క్లుప్తంగా

అమ్మవారికి గరగలు బహూకరణ

రాజవొమ్మంగి: స్థానిక గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు చప్పా చిన సత్తిబాబు, గొల్లపల్లి సూర్యుడు ఇత్తడితో తయారు చేసిన రెండు గరగలను ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు సమర్పించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమలు, దీప ధూపాలతో పూజలు చేశారు. డప్పు వాయిద్యాల నడుమ గరగలతో ఊరేగారు.

మోదకొండమ్మ జాతర నిర్వహణ సమావేశం రేపు

హుకుంపేట: మన్యం ప్రజల ఆరాధ్యదైవం మోదకొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా మూడురోజులు పాటు నిర్వహించేందుకు మంగళవారం సమావేశం నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడురోజుల పాటునిర్వహించే అమ్మవారి జాతరకు తేదీ ఖరారు, ఉత్సవ కమిటీ ఎన్నిక తదితర అంశాలపై చర్చించనున్నట్టు పేర్కొన్నారు. అమ్మవారి ఆలయం వద్ద జరగనున్న సమావేశానికి వ్యాపారులు, వర్తకులు, ఉద్యోగులు, నాయకులు, స్థానికులు హాజరుకావాలని కోరారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ సంతోష్‌కుమార్

వై.రామవరం: మండలంలోని ప్రధాన రహదారిలో ఎస్‌ఐ ఎం.సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన రికార్డులు, రవాణా చేస్తున్న సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితులను, అపరిచితులపై గట్టి నిఘా విధించారు. సీఆర్‌పీఎఫ్ డి–42 బెటాలియన్ పోలీసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం



చిన్నబందవీధిలో సంస్కృతి దీక్షా యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

జి.మాడుగుల: మండలంలో చిన్నబంధవీధి గ్రామంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో సంస్కృతి దీక్షా యజ్ఞం నిర్వహించినట్టు విశ్వ హిందూ పరిషత్ జిల్లా ధర్మ ప్రచారక్ రీమెలి అప్పలరాజు తెలిపారు. అధిక సంఖ్యలో గిరిజనలు తరలివచ్చిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు చెప్పారు. చిట్టంగరువు గ్రామంలో సోమవారం దీక్షా యజ్ఞం నిర్వహిస్తున్నామని, భక్తులు తరలిరావాలని కోరారు. వీహెచ్‌పీ ప్రతినిధులు సత్యదేవ్, అమలేశ్వరి, క్రాంతిరాజ్, రామకృష్ణ, రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఈఎన్‌టీ వైద్యుడిగా వరప్రసన్న



చింతపల్లిరూరల్: స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఈ.ఎన్.టీ వైద్యుడిగా రుత్తల వరప్రసన్న ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు సంబంధించిన వ్యాధులు ఉంటే స్థానిక ఏరియా ఆస్పత్రిలో సంప్రదించాల్సిందిగా కోరారు.

దెబ్బతిన్న పైపులకు మరమ్మతులు



పైపులైన్‌కు మరమ్మతు చేస్తున్న స్థానికులు

గంగవరం: మండల కేంద్రమైన గంగవరంలో హైవే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పలుచోట్ల మంచినీటి కుళాయిలు, మెయిన్ పైపులు దెబ్బతిన్నాయి. రెండు రోజులు క్రితం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఎదురుగా రహదారి విస్తరణ పనులు కారణంగా తాగునీటి పైపులు పగిలిపోయి నీరు వృథాగా పోర్లిపోయింది. దీంతో పాత బ్యాంక్ వీధికి తాగునీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బంది పడ్డారు. ఆదివారం సాయంత్రం బ్యాంక్ వీధికి చెందిన యువకులు శ్రమదానంతో పైపులు మరమ్మతులు చేపట్టారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- నేడు ఎమ్మెల్సీ ఎన్నిక
- పూర్తయిన ఏర్పాట్లు
- అధికారుల ప్రత్యేక నిఘా



అరకులోయలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ జి.డి.బాబు, సిబ్బంది



ముంచంగిపుట్టులో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలిస్తున్న తహసీల్దార్ నర్సమ్మ

అరకులోయ రూరల్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అల్లూరి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లును అధికారులు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం 144 సెక్షన్ అమలుచేసింది. సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో అరకులోయలోని పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించినట్టు సీఐ జి.దేముడుబాబు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకారించాలని కోరారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను ఆయన ఆదివారం పరిశీలించారు. ఎస్‌ఐ కుమార్‌బాబు, సిబ్బంది ఉన్నారు. అరకులోయ మండల వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయినట్టు తహసీల్దార్ వేణుగోపాల్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్టు తెలిపారు.

హుకుంపేట: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ కేంద్రాలను తహసీలోద్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో వెంకటరావు, ఎస్‌ఐ సతీష్‌లు పరిశీలించారు. మండలంలోని 1720 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల–2లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ నర్సమ్మతో పాటు ఎన్నికల నిర్వహణ అధికారులు ఆదివారం పరిశీలించారు. మండలంలో 1059 మంది ఓటర్లు ఉన్నారని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖతో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

పెదబయలు: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని మండల ప్రొసైడింగ్ అధికారి జి.శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మండలంలో 1186 మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను తహసీల్దార్ భాస్కరరావు, ఎంపీడీవో పూర్ణయ్య పర్యవేక్షించారు. వీఆర్వో సత్యారావు, పంచాయతీ కార్యదర్శి రవిరాజ్ తదితరులున్నారు.

కొయ్యూరు: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రాజేంద్రపాలెంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ తిరుమలరావు, సీఐ స్వామి నాయుడు పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జేసీ

అనంతగిరి: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోని మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల– 1 పాఠశాలలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జేసీ శివ శ్రీనివాసు ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని సదుపాయలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు



పెదబయలు పోలింగ్ కేంద్రంలో పోలీసు బందోబస్తు



కొయ్యూరులో పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ తిరుమలరావు, సీఐ స్వామినాయుడు



అనంతగిరిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ శివ శ్రీనివాస్

క్రీడలతో మానసిక ఉల్లాసం



టోర్నీని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ చినబాబు, ఎంపీటీసీ సభ్యురాలు పద్మావతి తదితరులు

గంగవరం: మండలంలోని జియ్యంపాలెం గ్రామంలో ఫ్రెండ్స్ క్రికెట్ లీగ్ టోర్నీని ఎస్‌ఐ చిన బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. గిరిజన గ్రామంలో టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. మొల్లేరు సొసైటీ డైరెక్టర్ పండా సిదార్థ, ఎంపీటీసీ సభ్యురాలు కుంజం పద్మావతి, జియ్యంపాలెం, జగ్గంపాలెం సర్పంచ్‌లు కంగల సుబ్బలక్ష్మి, తుర్రం లీలావతి, సూరంపాలెం సచివాలయ కన్వీనర్ కుంజం శ్రీనువాసు, నిర్వాహకులు దివాకర్, అశోక్, రవి, శివ క్రీడాకారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎండీయూ జిల్లా అధ్యక్షుడు సునీల్

డుంబ్రిగుడ: ఎండీయూ ఆపరేటర్ల సమస్యలను పరిష్కారించాలని కోరుతు అరకులోయ పర్యటనలో భాగంగా సందర్శించిన పౌర సరఫరాల శాఖ కమీషనర్ హెచ్ అరుణ్‌కుమార్‌ను ఆదివారం కలిసి సమస్యలతో ఉన్న వినతిపత్రం ఆయనకు అందజేశారు. జిల్లా ఎండీయు అధ్యక్షుడు కిల్లో సునీల్ మాట్లాడుతూ ఎండీయూ మైనేష్‌లో ఉన్న సొమ్మును బ్యాంక్ ఆఫ్ బరోడా వాలు ఇష్టారాజ్యంగా కట్ చేస్తున్నారని, ఎండీయు ఆపరేటర్స్‌కి నామిని ఇవ్వాలని, ఇన్సూరేషన్ డబ్బులను ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన కమిషనర్ అరుణ్‌కుమార్ గిరిజన ప్రాంతంలో ఉన్న ఎండీయు ఆపరేటర్ల సమస్యలను పరిష్కారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఎండీయూ ఆపరేటర్లు రవి, గోపాల్, మద్దు, బాలు తదితరులు పాల్గొన్నారు.

వంటశాల ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

రంపచోడవరం: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో వంటశాల నిర్మాణానికి భక్తులు దేవల్ల రాజు కుమారుడు దేవల్ల శ్రీరామ వెంకట సత్యప్రసాద్, సుశీల దంపతులు రూ.6లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో వంటశాలను వారు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. రిటైర్డ్ లెక్చరర్ వెంకటరావు, పూజారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

- వాడవాడలా పార్టీ జెండా ఆవిష్కరణ
- తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు



చింతపల్లిలోని సమావేశంలో మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



మోతుగూడెంలోని వేడుకలో పాల్గొన్న నాయకులు



జి.మాడుగులలో కేకుకట్ చేస్తున్న ఎస్టీ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ వెంకటలక్ష్మి



గూడెంకొత్తవీధిలోని వేడుకలో పాల్గొన్న ఎంపీపీ కుమారి, నాయకులు

చింతపల్లిరూరల్: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చింతపల్లిలో జరిగిన వేడుకలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, జిల్లా నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందన్నారు. సుపరిపాలన అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఎంపీపీ కొరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల అధ్యక్షుడు మోరి రవి, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు, సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీలు సన్యాసిదొర, చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.మత్స్యకొండంనాయుడు, నాయకులు శేఖర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌లు రామకృష్ణ, కృష్ణవంశీ, కో–ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ప్రసాద్, నేతలు అరుణ్, వెంకటరమణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: మండల కేంద్రంలోని జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎ.సీత, నాయకులు నారాయణమూర్తి, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పి.శ్రీను, రాజా, నాయకులు రమాదేవి, త్రిమూర్తులు, శ్రీదేవి, విజయ్‌శాంతి, రాధా పాల్గొన్నారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు, వైస్ ఎంపీపీ కరణం వీరవెంకట సత్యనారాయణ, నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఎస్.మోహన్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండల కేంద్రంలోని జరిగిన వేడుకలో పార్టీ మండల అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, కో–ఆప్షన్ సభ్యులు ధర్మరాజు, మాజీ ఎంపీటీసీ అనిల్‌ప్రసాద్(బాబి), నాయకులు గంగరాజు, లింగారెడ్డి, అనుదీప్‌కుమార్, సత్యనారాయణ, సురేష్‌గౌడ్, బాబి, రాజు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, మండల పార్టీ కన్వీనర్ కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్, అరవా వెంకట రామారావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇంటి పూర్ణానందం, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, నేతలు బాబు, పాపారావు, మోహన్‌రావు, సునీత, హరనాథ్, వీర్రాజు, ప్రేమ్‌చందు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో మండల పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, నాయకులు మురళీకృష్ణ, రవి, అప్పారావు, శాంతకుమారి, కుశరాజు, శ్రీనివాస్, సురేష్‌కుమార్, దుర్గాప్రసాద్, బుజ్జి, రాము, వీరబాబు, చంద్రరావు హాజరయ్యారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో జరిగిన వేడుకలో మండల సచివాలయ కన్వీనర్ కందుల బాబ్జి, నేతలు సత్యనారాయణ, మురళీకృష్ణ, శివరామకృష్ణ, శ్రీనివాస్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.



మారేడుమిల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు



కూనవరంలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు



రాజవొమ్మంగిలో కేక్ చేస్తున్న పార్టీ శ్రేణులు



ఇందుకూరుపేటలోని కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



అడ్డతీగలలో కేక్ కట్ చేస్తున్న పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు

కమనీయం భద్రాదేవి భావనారాయణ కల్యాణం



కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు



మంత్రి అమర్‌నాథ్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న సంఘ సభ్యులు

అనకాపల్లిటౌన్ : స్థానిక వేల్పులవీధి కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ఖాళీస్థలంలో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భద్రాదేవి సమేత భావనారాయణస్వామి కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఇమంది విశ్వనాథ్, రమాదేవి, ఇమంది సురేష్, మానసాదేవి, బేతా కన్నారావు, రత్నం దంపతులచే బ్రహ్మర్షి ఆమంచి ఆంజనేయ గురుస్వామి శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకను జరిపారు.

ఈ కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరై భావనారాయణ సమేత భద్రాదేవిని దర్శించుకున్నారు. సంఘ సభ్యులు మంత్రి అమర్‌నాథ్‌కు భావనారాయణ, భద్రాదేవి చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పంపాన సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు ఆవుజారి రామకృష్ణ, కార్యదర్శి కాకి ధర్మారావు, ఉపాధ్యక్షుడు వానపల్లి రామ్మోహనరావు, ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శ్రమదానంతో క్రికెట్ పిచ్ నిర్మాణం



గంగవరంలో శరవేగంగా జరుగుతున్న క్రికెట్ పిచ్ నిర్మాణం

గంగవరం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో క్రికెట్ పిచ్ నిర్మాణానికి క్రీడాకారులు నడుంబిగించారు. వేసవిలో తరచూ ఇక్కడ క్రికెట్ టోర్నీలు నిర్వహిస్తారు. ఈ మేరకు స్థానిక క్రీడాకారులు, క్రీడాభిమానుల సహకారంతో శాశ్వత పిచ్ నిర్మాణాన్ని చేపట్టారు. వారం రోజులుగా యువకులు , క్రీడాకారులు శ్రమదానంతో క్రీడా మైదానాన్ని చదును చేసి అభివృద్ధి చేస్తున్నారు. ఈ క్రీడామైదానం మరింత అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సీడ్ బాల్స్ తయారీపై అవగాహన



సీడ్‌బాల్స్ తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సీఆర్పీ అప్పలరాజు

రాజవొమ్మంగి: మండలంలోని ఉర్లాకులపాడు గ్రామంలో ప్రకృతి సాగు సీఆర్పీ అప్పలరాజు ఆదివారం సీడ్‌బాల్స్ తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. జనుము, రాగులు, జొన్న విత్తనాలను మట్టి ముద్దల్లో ఉంచి బాల్స్ తయారీని వివరించారు. వేసవి దుక్కుల అనంతరం పొలాల్లో సీడ్ బాల్స్‌ను వెదజల్లాలని, తొలకరి వర్షాలు కురవగానే విత్తనాల్లోంచి మొలకలు వస్తాయని తెలిపారు. ప్రకృతి విధానంలో సాగు ఎంతో లాభదాయకం, ఆరోగ్యకరమని రైతులకు తెలిపారు.

రక్తదానంతో ప్రాణదాతలు

- శిబిరాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

కె.కోటపాడు: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎ.కోడూరు హైస్కూల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో దేనినైనా కృత్రిమంగా తయారీ చేయగలిగే సత్తా మానవుడికి ఉందన్నారు. రక్తాన్ని మాత్రం కృత్రిమంగా తయారీ చేయలేమన్నారు. మానవుని శరీరం నుంచి మాత్రమే రక్తం లభిస్తుందన్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన 70 మంది రక్తదాతలను, ఆయన అభినందించి, డోనర్ ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, గొంప వెంకటరావు, చిరికి శ్రీనివాసరావు, సూర్రెడ్డి బాబూరావు, ప్రధానోపాధ్యాయిని అనురాధ, మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అటవీ సంపదను పరిరక్షించాలి

రాజవొమ్మంగి: అటవీ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని, దీన్ని అడ్డుకొని పరిరక్షించాలని ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ మిడియం బాబూరావు చెప్పారు. తండికొండలో ఆయన ఆదివారం పర్యటించి విలేకరులతో మాట్లాడారు.

ముగిసిన ఉరుసు ఉత్సవం

కశింకోట : బయ్యవరంలో హజరత్ అన్సర్ మద్‌ని ఔలియా దర్గా ఉరుసు వేడుక శనివారం ఘనంగా ముగిసింది. 'ఖవ్వాలి' ఉర్దూ భక్తి పాటల పోటీ రసవత్తరంగా జరిగింది. ముస్లింలతోపాటు స్థానిక హిందువులు ఆసక్తిగా తిలకించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్:
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com